క్లుప్తంగా

పల్లెపదానికి పద్మశ్రీ



నర్మెట: చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం పల్లెపదానికి దక్కిన అరుదైన గౌరవమని సామాజిక కార్యకర్త, విద్యార్థి నాయకుడు ఎనుగుల వెలంగిణి అన్నారు. అప్పిరెడ్డిపల్లిలోని సమ్మయ్య స్వగృహంలో సోమవారం సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అణగారిన వర్గంలో జన్మించి ఆటుపోట్లను చవిచూసి చిందు యక్షగాన కళాకారుడిగా ముందుకు సాగుతూ వేల నాటకాలతో తనదైన శైలిలో ప్రజల హృదయాలను దోచుకున్న పద్మశ్రీ గడ్డం సమ్మయ్య రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో పాలమాకుల నరేష్, గుగులోత్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

సన్మానం



బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన ట్రెయినీ ఎస్సై సోనీని మాజీ సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ శాలువాతో సన్మానించారు. సోమవారం గ్రామంలోని జీపీ కార్యాలయంలో ఆమెను సన్మానించిన అనంతరం మాట్లాడుతూ సోనీ ఎస్సై ట్రెనింగ్‌లో ఉంటూ గ్రామానికి రాగా ఆమెను సన్మానించామన్నారు. సోనీ ఎస్సైగా ఎంపికై గ్రామానికి వన్నె తెచ్చిందన్నారు. నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

'వద్దిరాజు'కు..



దేవరుప్పుల: రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పక్షాన వద్దిరాజు రవిచంద్రకు అభ్యర్థిత్వం ఖరారు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ రవిచంద్ర దంపతులను వారి నివాసంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



జనగామ: విద్యార్థులు, యువకులు అవకాశాలను అందిపుచ్చుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ చిన్న గేటు ప్రాంతంలో ఏర్పాటు చేసిన 'ది అల్టిమేట్ గైడ్ టు సక్సెస్' ఇనిస్టిట్యూట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పి.జమున లింగయ్య, కౌన్సిలర్లు బండ పద్మయాదగిరిరెడ్డి, జూకంటి లక్ష్మి శ్రీశైలం పాల్గొన్నారు.

నేటి నుంచి మేడారానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

రఘునాథపల్లి: సమ్మక్క–సారలమ్మ వనదేవతల జాతర సందర్భంగా మండల ప్రజల కోసం మంగళవారం రఘునాథపల్లి నుంచి మేడారానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడవనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాల పక్కన ఆర్టీసీ అధికారులు పాయింట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మంగళవారం ఎంపీపీ మేకల వరలక్ష్మి మేడారం జాతర బస్సులు ప్రారంభిస్తారని తెలిపారు.

రఘునాథపల్లి: నివాళులర్పిస్తున్న ఆరె కులస్తులు



నర్మెటలో..



కొడకండ్లలో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ

ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా హిందూ ధార్మిక సంస్థలు, ఆయా కుల సంఘాలు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, హిందూ వాహిని, ఆర్ఎస్ఎస్, విద్యార్థి పరిషత్, ఆయా రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ దేశ వీరత్వానికి ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు. ధర్మ రక్షణతోపాటు దేశ రక్షణే ధ్యేయంగా హిందూత్వమే ప్రాణంగా, స్వాభిమానమే ఆయుధంగా జాతి పౌరుషాన్ని చాటిన ధీశాలి అని కొనియాడారు.

-సాక్షి నెట్‌వర్క్



జనగామ: ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



జఫర్‌గఢ్: కూనూర్‌లో ర్యాలీ తీస్తూ..



దేవరుప్పుల: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



లింగాలఘణపురం: నెల్లుట్లలో శోభాయాత్ర



చిల్పూరు: మల్కాపూర్‌లో..

పత్తి పంట తీశాక కలియ దున్నితే ప్రయోజనం



రఘునాథపల్లి: పంట తీశాక పత్తి చేనుపై వేస్ట్ డీకంపోజర్ పిచికారీ చేసి దుక్కిలో కలియ దున్నితే నేలలో భూసారం పెరిగి ప్రయోజనం చేకూరుతుందని దేశ్‌పాండే ఫౌండేషన్ ప్రతినిధి గంపల అబ్బయ్య అన్నారు. సోమవారం మండలంలోని కోమళ్లలో దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పత్తి చేనుపై వేస్ట్ డీకంపోజర్ పిచికారీ చేసి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్నపురెడ్డి, మునిగల మమత పాల్గొన్నారు.

విరాళం



మొక్కులు చెల్లిస్తున్న రాజు తదితరులు

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి–కొండాపూర్ సమ్మక్క–సారలమ్మ జాతరలో పనుల కోసం శ్రీపతిపల్లికి చెందిన మాలోత్ రాజు–శ్రవంతి దంపతులు రూ. లక్ష విరాళం అందజేశారు. సోమవారం వారు గద్దెల వద్ద మొక్కులు చెల్లించి జాతర కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట రాజుతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో దాతలు జ్ఞానేశ్వర్, పూజిత, రంగు హరీష్, గొంగిడి కృష్ణమూర్తి, గడ్డం సిద్దయ్య, కొయ్యడ రాందాసు, గాలి రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే బడుగులకు న్యాయం



దేవరుప్పుల: సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



కొడకండ్లలో..

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బడుగు సామాజిక వర్గాలకు సముచిత న్యాయం చేకూరుతుందని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జనగామ–సూర్యాపేట రహదారి చౌరస్తాలో బీసీ కులగణన నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులగణన అమలు అయితే జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, కాడబోయిన వెంకన్న, తోటకూరి పాండుకృష్ణ, రెడ్డిరాజుల రమేష్, ఒడపల్లి రవి, రతన్‌జీ, తోటకూరి రమేష్, నాగరాజు, బట్టల అబ్బయ్య, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

కొడకండ్ల: రాష్ట్రంలో బీసీల కులగణన చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మకమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కులగణ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు వలబోజు రమేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సోమనర్సయ్య, నాయకులు భిక్షపతి, శ్రీను, ఖలీం, యాకేష్‌యాదవ్, రవిందర్, రాజు, వెంకన్న, మనోహర్, భిక్షం, నాగరాజు, ఖధీర్, సోమయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కులగణన ఆమోదంపై హర్షం

రఘునాథపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఇటీవల కులగణనకు ఆమోదం తెలుపుతూ తీర్మానం చేసిన సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుందని, అదే విధంగా త్వరలో ఏర్పాటు చేయనున్న మంత్రి వర్గంలో ఎస్సీ, బీసీలకు పెద్దపీట వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రితో పాటు, అత్యధిక జనాభా గల బీసీలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు.

జాతర పనుల పరిశీలన



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం, రంగరాయగూడెం, అక్కపెల్లిగూడెం, కోమటిగూడెం గ్రామాల పరిధిలోని చింతగట్టు సమ్మక్క–సారలమ్మ జాతర పనులను దేవాదాయ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా సహాయ కమిషనర్ కె.మహేందర్‌కుమార్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా పరిశీలించారు. జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కోసం చేస్తున్న వసతులను ఈఓ లక్ష్మీప్రసన్నను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.మోహన్‌బాబు, ఈఓ బి.లక్ష్మీప్రసన్న, సూపరింటెండెంట్ వెంకటయ్య, ఎల్లగౌడ్ ఉన్నారు.

క్రైస్తవులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ గ్రామంలో చర్చి ఆవరణలో క్రైస్తవులపై దాడి చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పాస్టర్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బాలస్వామి అన్నారు. జన్వాడలో క్రైస్తవులపై దాడికి నిరసనగా ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. శివునిపల్లి అంబేడ్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. జన్వాడ గ్రామంలోని మెథడిస్ట్ చర్చి ఆవరణలో క్రైస్తవులపై ఆర్ఎస్ఎస్, బీజేపీ, బజరంగ్ దళ్ మత చాందసవాదులు విచక్షణ రహితంగా దాడి చేశారన్నారు. క్రైస్తవులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక భారతదేశంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో నియోజవకర్గంలోని వివిధ మండలాల పాస్టర్లు, ఫాదర్లు టి.కోర్నెల్, కేసీ జాన్‌బన్నీ, కుమార్, మోజెస్, సియోను, జయరాజ్, కాలేబు, కొండ థామస్, దేవవరం, అబ్రహాం, టిక్నా, తిమోతి, ప్రవీణ్‌కుమార్, బీఎస్‌పీ, ఎమ్మార్పీఎస్, బీఆర్ఎస్ నాయకులు తాళ్ళపెల్లి వెంకటస్వామి, చాడ ఏలియా, జీడి రమేష్ పాల్గొన్నారు.



నిరసన ర్యాలీలో పాస్టర్లు, ఫాదర్లు

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



కనకం రమేష్, అధ్యక్షుడు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మండలంలోని ఛాగల్లుకు చెందిన అడ్వకేట్ కనకం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డివిజన్ కేంద్రంలో ఘన్‌పూర్ బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా కనకం రమేష్, ఉపాధ్యక్షుడిగా మునిగాల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా పిల్లి కార్తీక్, సంయుక్త కార్యదర్శిగా గుర్రపు బాబు, కోశాధికారి గాగద్దె అనీల్‌కుమార్, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎస్‌కే షాన్మకుమారి, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీగా నీరటి కార్తీక్, లైబ్రరీ సెక్రటరీగా పిట్టల కమలాకర్, సీనియర్ ఈసీలుగా నోముల నరేందర్, ఎండీ.అబ్బాస్‌అలీ, కార్యవర్గ సభ్యులుగా గట్టు రవి, వేలూరి రామకృష్ణ, చెరుకు చంద్రశేఖర్, కొట్టె సృజన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఘన్‌పూర్‌లో కోర్టు ఏర్పాటుకు అందరం ఎంతో కృషి చేశామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కోయ పూజారులకు దుస్తుల అందజేత

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా కోయ పూజారులకు దేవాదాయ శాఖ నుంచి పూజ దుస్తులను ఈఓ చిందం వంశీ అందజేశారు. సోమవారం ఉదయం గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవాదాయ శాఖ సిబ్బంది కుర్రెంల మోహన్, రాజేందర్‌రెడ్డి, జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ కండ్లకోలు బాలరాజు, వైస్ చైర్మన్ రావులపల్లి వెంకన్నలు గద్దెల వద్ద హుండీలను ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ బర్మావత్ శంకర్, ఎంపీఓ మధుసూదన్ తాగునీటి సరఫరాను పరిశీలించారు. ఎంపీటీసీ కంకటి రవి, రావులపల్లి చంద్రమౌళి, అపరాదపు రాజు, మంద సిద్ధు, తౌటి రమేష్, కుమ్మరి రాజయ్య, ఆవుల రవి, గొడుగు రవి, తుత్తరు రాజు, రచ్చ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పూజారులకు దుస్తులు అందజేస్తున్న ఈఓ

బాధిత కుటుంబాలకు పరామర్శ



నర్మెట: మండలకేంద్రానికి చెందిన ముక్కెర బాలరాజు ఇటీవల ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆమెడపు గీత రూ. 5 వేలు, నక్కల రవి రూ. 5వేలు, ప్రజ్ఞాపురం మల్లేషం రూ. 2వేలు సాయం అందజేశారు. మారబోయిన ఎల్లయ్య, ముక్కెర మహేందర్, రాజు, సురేష్, కుమార్, సిద్దులు, కూకట్ల రవి, మల్లయ్య తదితరులు ఉన్నారు.

సింగరాజుపల్లిలో..

దేవరుప్పుల: మండలంలోని సింగరాజుపల్లిలో మృతి చెందిన జోగు మల్లమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి సోమవారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండ మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు నల్ల యాదగిరి, ఓట్ల శివారెడ్డి, జాటోత్ చంద్రయ్, తాళ్లపల్లి వేణు, జోగు సోమరాజు,అనిల్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

స్టడీ మెటీరియల్ పంపిణీ

నర్మెట: తండ్రి మూల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారులు సతీష్, సందీప్, కిరణ్‌లు హన్మంతాపూర్ ఉన్నత పాఠశాల 10వ తరగతి 35మంది విద్యార్థులకు సోమవారం బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు.

కామారెడ్డిగూడెంలో..

దేవరుప్పుల: కామారెడ్డి గూడెం హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులకు సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి అనిల్ చౌహాన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను సోమవారం పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం నిహారిక, ప్రకాష్, శ్రీనివాస్ ఉన్నారు.

పట్టణంలో..

జనగామ రూరల్: పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల పదో తరగతి విద్యార్థులకు హంసాత్ ఫౌండేషన్ అధ్యక్షుడు యాకూబ్ పాషా ఆధ్వర్యంలో సోమవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. హెచ్ఎం కుమారస్వామి పాల్గొన్నారు.

మొక్కు చెల్లింపునకు కాలినడకన శ్రీశైలం

దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గంలో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యేగా యశస్వినిరెడ్డి గెలిస్తే మల్లిఖార్జునస్వామికి మొక్కులు చెల్లించేందుకు యువజన నాయకుడు ఏలకొండ రాజశేఖర్ కాలినడకన బయలు దేరారు. సోమవారం మండలంలోని సీతారాంపురం నుంచి శ్రీశైలం వరకు కాలినడకన బయలుదేరే కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు.

చర్య తీసుకోవాలి

జనగామ రూరల్: పట్టణంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలలపై చర్య తీసుకోవాలని ఎస్ఎస్‌యూఐ జిల్లా అధక్షుడు అభి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు.

బోరు ప్రారంభం

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లి ఎస్సీ కాలనీలోని శ్మశానవాటికలో జెడ్పీటీసీ బొల్లం అజయ్ నిధుల ద్వారా మంగళవారం మాజీ ఎంపీటీసీ గవ్వాని నాగేశ్వర్‌రావు బోరును ప్రారంభించారు. ప్రభాకర్, జోసఫ్, శ్రీధర్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

పాలకుర్తి టౌన్: రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను నియమించినందుకు సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. నాయకులు గాదెపాక భాస్కర్, గడ్డం యాకసోమయ్య, గుగ్గిళ్ళ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

పాలకుర్తి టౌన్: టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా కురుమగూడెం పాఠశాల పనిచేస్తున్న వల్మిడికి చెందిన వీరమల్ల బాబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన యూటీఎఫ్ మహాసభలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తోట వెంకట్, ఆర్ సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా చిదురాల రమేష్, కోశాధికారిగా ప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

క్రైం కార్నర్

సెల్ ఫోన్ అప్పగింత



జనగామ: పట్టణానికి చెందిన బుక్‌స్టాల్ వ్యాపారి కాసుల శ్రీనివాస్‌కు చెందిన సెల్‌ఫోన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు గత ఏడాది క్రితం దొంగిలించగా, పోలీసులు రికవరీ చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు సెల్‌ఫోన్ నంబర్‌తో ట్రాక్ చేయగా, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ట్టు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కాని స్టేబుల్ సురేష్‌తో కలిసి సీఐ రఘుప తిరెడ్డి.. శ్రీనివాస్‌కు సెల్‌ఫోన్ అప్పగించారు. ఆయన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్, ఉప్పుగల్లు, తిడుగు ఆకేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై మహేందర్ తెలిపారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ తరలింపుపై దాడులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో 13 ఇసుక ట్రాక్టర్లు పట్టుబడినట్లు తెలిపారు. వీటిని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో పాటు బాధ్యులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మూడు ఇళ్లల్లో చోరీకి యత్నం

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల గణేష్ టౌన్ షిప్‌లో ఆదివారం రాత్రి దొంగలు ముగ్గురి ఇళ్లలో చోరీకి యత్నించారు. గేటెడ్ కమ్యూనిటీ కాలనీలో వాచ్‌మన్ సుధాకర్ ఆదివారం విధులకు వస్తుండగా లారీ ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో వాచ్‌మన్ లేకపోవడంతో అదే రోజు రాత్రి తాళాలు వేసి ఉన్న జాటోత్ సునీల్, మహేశ్వరం శ్యాం, యమున ఇళ్ల తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలు తెరిచి, వస్తువులన్ని చిందరవందర చేసి వెళ్లిపోయారు. స్వల్ప బంగారు, వెండి ఆభరణాలు కనిపించినప్పటికీ వాటిని వదిలి వెళ్లారు. ఇళ్లలో లక్షల్లో డబ్బులు ఉన్నట్లు సమాచారం. ఆ డబ్బులు దొంగల కంటపడలేదు. దీంతో ఇంటి యజమానులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అయినప్పటికీ క్లూస్ టీంతో ఆధారాలు సేకరించి విచారణ జరుపుతున్నారు. సంఘటన స్థలానికి సీఐ శ్రీనువాస్, ఎస్సై ప్రవీణ్ చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి సెల్ టవర్ ఆధారంగా ఆ ప్రాంతంలో ఎవరు సంచరించారనేది విచారణ చేస్తున్నారు.

బైక్ అదుపుతప్పి తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలు

రఘునాథపల్లి: హనుమకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిలోని నిడిగొండ బ్రిడ్జిపై బైకు అదుపు తప్పి తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన జంపయ్య ద్విచక్రవాహనంపై జనగామ వసతి గృహంలో ఉన్న కుమారుడు సాయిని ఇంటికి తీసుకెళ్తున్నాడు. నిడిగొండ బ్రిడ్జి వద్ద బైకు అదుపుతప్పి సైడు గోడకు ఢీ కొట్టింది. దీంతో తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలుకాగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి పోలీసులు చేరుకుని క్షతగాత్రులను జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కాపర్ వైరు చోరీ

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద కాపర్ వైరును దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన 20 మంది రైతుల స్టాటర్ నుంచి బోరు మోటరు వరకు కాపర్‌వైరును కట్ చేసి దుండగులు ఎత్తుకెళ్లారు. ఉదయం రైతులు వెళ్లి చూడగా కేబుల్ వైర్లు లేక పోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు మేకల శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బాలయ్య, స్వామి తదితరులు కోరుతున్నారు.